# 5

# తీర్మాన సమయం

## (1 రాజులు 18:1-40)

బైబిల్లోని ఉత్తేజకమైన అధ్యాయాల్లో 1 రాజులు 18వ అధ్యాయం ఒకటి. ఇది ఎంతో చక్క చక్కని ప్రసంగాలకు మూలంగా నిలుస్తుంది. అలాంటి ప్రసంగాల అంశాలు: "దేవుళ్ళ యుద్ధం," "కర్మెలు కొండ కర్మకాండ," "అగ్ని ద్వారా జవాబిచ్చిన దేవుడు." "రెండు నిర్ణయాల మధ్య యిరుకునపడియున్న" లేదా సంక్షిప్తంగా చెప్పాలంటే "తీర్మాన సమయం!"

ఈ గొప్ప అధ్యాయం అనేక ప్రతిఘటనలను దృశ్యమానంచేస్తుంది. ఇక్కడ ఏలీయా మరల మరల ఒకరిద్దరి ప్రతిఘటనను ఎదుర్కొన్నారు.

### దైవిక ప్రతిఘటన (18:1, 2ఎ)

ఇక్కడ తొలిగా దైవిక సంబంధమైన ప్రతిఘటన. దేవునికి ఏలీయాకు మధ్య ముఖాముఖి అనుభవం:

> అనేక దినములైన తరువాత మూడవ సంవత్సరమందు యెహోవా వాక్కు ఏలీయాకు ప్రత్యక్షమై – నేను భూమిమీద వర్షము కురిపింపబోవుచున్నాను; నీవు వెళ్లి అహాబును దర్శించుమని సెలవియ్యగా (1 వచనం).

"మూడవ సంవత్సరమున" అనగా ఏలీయా సారెపతులో ఉన్నప్పుడును[1] సూచిస్తుంది. అప్పటి కరవు మూడున్నర సంవత్సరములు కొనసాగింది (లూకా 4:25; యాకోబు 5:17). మూడు సంవత్సరాలకు పైగా దాటినా బయలు వర్షం కురిపించకుండ ఉండడం ప్రజలు గ్రహించారు. అప్పుడు తన ప్రజలను తన వైపు తిరిగేలా చేసుకోవాలని దేవుడు తలంచాడు, కాబట్టి మరలా ఒకసారి "యెహోవా వాక్కు ఏలీయాకు ప్రత్యక్షమైయింది." దేవుడు తన ప్రణాళిక లోని రెండవ భాగాన్ని ప్రారంభించడానికి సిద్ధమయ్యాడు.

యథావిధిగా, దేవుడు మాట్లాడుతుంటే, ఏలీయా విధేయుడయ్యాడు: "అహాబును దర్శించుటకై ఏలీయా వెళ్ళిపోయెను" (2ఎ వచనం).

### దైవానుగ్రహముతో కూడిన ప్రతిఘటన (18:2బి-16)

ఒక ఉప కథ ఏలీయా అహాబు ఎలా కలుసుకున్నారో చెబుతుంది (వచనాలు 2బి–16). ఒకసారి మంచి విశ్వాసియైన ఓబద్యా ఏలీయాకు ముఖాముఖిగా కలవడం జరిగింది.[2]

అహాబు తన సేవకుడైన ఓబద్యాను పంపి తన మందలకు గ్రాసం ఎక్కడ దొరుకుతుందో వెతకమన్నాడు, ఓబద్యా వెదకుకుంటూ వెళుతుంటే ఏలీయాకు ఎదురుపడ్డాడు. ఏలీయా అతనితో నీవు నీ యేలినవానిచెంతకు పోయి, "ఏలీయా యిచ్చట ఉన్నాడని చెప్పుమని"

అన్నాడు (11 వచనం). యిలా చెప్పడం ఓబద్యాకు ఎంతో భయం కలిగించింది, ఎందుకంటే ఏలీయా ఒక క్షణంలో యిక్కడ కనబడతాడు మరో క్షణంలో మరో దగ్గర కనబడతాడు మాయమైపోతాడు. అహాబు వచ్చేలోగా ఏలీయా ఉండడు, మాయమైపోతాడు యిక అహాబుకు కోపం వచ్చి తనను చావగొడతాడు అని ఓబద్యా భయపడుతున్నాడు (9-12 వచనాలు). ఎలాగైతేనేం ఏలీయా అతనికి, "ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నిజముగా ఈ దినమున నేను అహాబును దర్శించుదును" (15 వచనం) హామీ యిచ్చాడు.

## రాజ ప్రతిఘటన (18:17-20)

ఈ సందర్భనం రాజు ఘర్షణ: "అంతట ఓబద్యా అహాబును ఎదుర్కొనబోయి ఈ వర్తమానము తెలియజేయగా ఏలీయాను కలుసుకొనుటకై అహాబు బయలుదేరెను" (16 వచనం). దాదాపు మూడు సంవత్సరాల తర్వాత ఏలీయా అహబును ముఖాముఖిగా ఎదుర్కోబోతున్నాడు.

ఈ ఎదుర్కోలును గురించి యింకా వివరంగా గ్రాహ్యం చేసుకోవాలంటే రెండవ వచనం చివరికి వెళదాం: "షోమ్రోనులో *ఘోరమైన* క్షామము కలిగియుంది." (నొక్కి చెప్పింది నాది.) దేశంలో పరిస్థితులు ఎంతో విషమంగా తయారయ్యాయి. ఆ రోజుల్లో ఏదైన శాపాన్ని త్రిప్పి కొట్టాలంటే ఆ శాపం పెట్టిన వాణ్ణి నాశనం చేయడమే. అందువల్ల ఏలీయా కోసం అహాబు మూడు సంవత్సరాల కంటె ఎక్కువ కాలంగా అంతటా గాలిస్తున్నాడు. ఏలీయాతో ఓబద్యా, "నీకోసం మా యజమానుడు గాలించని దేశం లేదు" అని అన్నాడు (10 వచనం). ఇక ఏలీయా ఆకస్మాత్తుగా అహాబు కంటపడ్డాడు.

అహాబు గుఱ్ఱం మీద స్వారీ చేస్తున్నట్లు చూస్తున్నాం. ఏలీయా ముందు వచ్చి నిలబడ్డాడు చింతనిప్పులాంటి కళ్ళు, పళ్ళు పటపట కొరుకుతూ తొడలు చరిచి సవాలు చేస్తున్నట్లు మహా రౌద్రంతో నిలబడినట్లున్నది పరిస్థితి, ఒరేయ్! ఏలీయా "ఇశ్రాయేలు వారిని శ్రమపెట్టువాడవు నీవే కావా?" (17 వచనం) అంటూ అరుస్తున్నాడు. దీన్ని యింకో విధంగా చెప్పాలంటే, "ఈ బీటులు బారిన భూమిని చూచావా/బక్కచిక్కిన జంతుజలాన్ని చూచావా, ఆకలో అంటూ ఆర్తనాదం చేస్తున్న ఈ అభాగ్య ప్రజలను చూస్తున్నావా? అంటూ అరచినట్లున్నది. ఇదంతా నీవలన వచ్చిన *ప్రమాదం* సుమా! ఈ ఇశ్రాయేలువారిని శ్రమపెట్టువాడవు నీవే కదూ!" ఇక్కడ అహాబు తన తప్పును తెలుసుకొనడం లేదు. అతని ద్వారానే ఈ కరువు ప్రమాదం వాటిల్లినదని అనవసరంగా ఆ తప్పు ఏలీయా మీద వేసి నింద మోపుచున్నాడు, శ్రమపెట్టువాడివి నీవేకదా అంటూ తూలనాడినాడు.

అది చాలా విడ్డూరంగా ఉందికదూ? ఇప్పటినుండే కాదు ఆదిలో ఏదేను వనంనుండే యిది ప్రారంభమైయింది. ఒకరు తప్పు చేసి అవతలివాళ్ళను నిందించడమనేది. ఒకేసారి నా దగ్గరకు యిద్దరు దంపతులు సలహా నిమిత్తం వచ్చారు. వారిద్దరి మధ్య చిన్న కీచులాట మొదలైనా సరే అతను, ఎక్కడలేని కోపంతో రెచ్చిపోయి ఎదురుగా ఉన్న కిటికీ అద్దాన్ని ఒక్క గుద్దు గుద్ది అద్దం పగలడం చేయంతా రక్తమయంకావడం. ఇంతాచేసి అతని భార్యతో "చూచావా నీవు నన్నెంత పనికి ఒడిగట్టడానికి" కారకురాలివయ్యావో అంటూ కేకవేసేవాడు.

ఈ మాటలకేమి ఏలీయా జడుచుకోలేదు. దానికితోడు, అసలు నింద వేయడం ఎలా ప్రారంభమైందో ఆ కారణాన్ని పట్టుకున్నాడు: "నేను కాను, యెహోవా ఆజ్ఞలను గైకొనక బయలుదేవత ననుసరించు *నీవును,* నీ తండ్రియింటివారును, ఇశ్రాయేలువారిని శ్రమ పెట్టువారైయున్నారు"[3] (18 వచనం; నొక్కి చెప్పింది నాది). ఇంకో రీతిగా చెప్పాలంటే, "ఈ విపత్తు సంభవించింది కేవలం నీ స్వంత పాపము ద్వారా సుమా!"

ఇక్కడ ఒక్క నిమిషం ఆగి ముఖ్యమైన విషయాన్ని ఆలోచిద్దాం. సమయం దొర్లి పోతున్న కొలది కొందరు లేఖనభాగాలకు విభిన్నమైన అలవాట్లను ఆయా సంఘాలకు పరిచయం చేయాలని ప్రయత్నించుచున్నారు. యితరులు ఆక్షేపించినప్పుడు నూతన పద్ధతులను ప్రవేశపెట్టినవారు చెప్పేదేమంటే, "నీవు సమస్యలను సృష్టించువాడివి!" అని.[4] ఏలీయా గనుకైతే, "దేవుని మార్గాలను విడిచిపెట్టేవారు ఇశ్రాయేలువారిలో ఆత్మీయ శ్రమలకు కారకులవుతారు!" అని అనివుండేవాడు.

ఇప్పుడు ఏలీయా అహాబుకు సూచనలిస్తున్నాడు, "అయితే ఇప్పుడు నీవు ఇశ్రాయేలువారినందరిని, యెజెబెలు పోషించుచున్న బయలుదేవత ప్రవక్తలు, నాలుగువందల ఏబదిమందిని, అషేరాదేవి ప్రవక్తలైన నాలుగువందల మందిని నాయొద్దకు కర్మెలు పర్వతమునకు పిలువనంపుమని చెప్పెను" (19 వచనం).

ఈ కర్మెలు కొండ మధ్యదరా సముద్రతీర ప్రాంతంలో ఉన్నది, గలిలయ సముద్రానికి దక్షిణంగా ఉంది.[5] ఈ భూభాగం అనేక ముఖ్యమైన కారణాలు దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసికొనబడింది. ఇదెంతో పవిత్రమైన స్థలంగా అనేకులు భావించారు. ఇది చాలా "ఎత్తైన స్థలం" అక్కడ విపరీతమైన విగ్రహారాధన జరిగింది. జీవముగల దేవుని ఆరాధించడానికి బదులుగా వారు విగ్రహాలవైపుకు తిరిగినారు. ఇది ఏలీయాకు సరైన స్థలం. యిక్కడ అతనికి కావలసినవన్నీ ఉన్నాయి.

ఇశ్రాయేలు ప్రజలంతా దేవుని విడిచి వెళ్ళిపోయే మనసుతోనే ఉన్నారు కాని ఏలీయా ఉద్దేశంలో ప్రతి కుటుంబంనుండి ప్రతినిధులుకావలయునని కోరుకున్నాడు. ముఖ్యంగా, అబద్ధ ప్రవక్తలు అక్కడికి రావాలని కోరుకున్నాడు: 450 మంది బయలు ప్రవక్తలు 400 మంది అషేరాదేవి ప్రవక్తలు, బయలుకు ప్రతిరూపమైన స్త్రీ రూపక దేవత. తర్వాత స్త్రీ పురుషులు "యెజెబెలు బల్లమీద విందారగిస్తున్నారు." వారందరు ఆమెయొక్క భద్రతలో ఉన్నారు.

"కాబట్టి అహాబు ఇశ్రాయేలువారందరి యొద్దకు దూతలను పంపి, ప్రవక్తలను కర్మెలు పర్వతమునకు సమకూర్చెను" (20 వచనం). ఇక్కడ "ప్రవక్తలు" అని చెప్పబడింది. 450 మంది బయలు ప్రవక్తలు (22 వచనం). తర్వాత 400 మంది అషేరాదేవికి చెందినవారు. వీరంతాఏదో ఒక వేడుక చూద్దామని రాలేదు. వీరంతా యెజెబెలు అధీనంలో ప్రాతినిధ్యం వహించవలసియున్నది; అహాబుకు వారి మీద ఏమాత్రం అధికారం లేదు.

యెజెబెలు చెప్పిందల్లా అహాబు ఎందుకు చేశాడు? అతనికెన్నో కారణాలుండి యుండవచ్చు. ఈ కరువును ఆపివేయడానికి అతనేది చేయడానికైనా సిద్ధంగావున్నాడు. ఈ 450 మంది బయలు ప్రవక్తలు తనకు సాధ్యంకానిదాన్నేదో చేసి సాధిస్తారనుకొన్నాడు: అదే ఏలీయాను సర్వనాశనం చేయడంకోసం. ఇక్కడ, ఏలీయాకు అనగా ఒక దేవుని ప్రవక్తకు ఎంత శక్తి సామర్థ్యాలున్నాయో అని తెల్పడానికి యిదొక గొప్ప అభినందన సూచన.

# వ్యక్తిగత ప్రతిఘటన
## (18:21-24)

21వ వచనం నుండి మనం కర్మెలు కొండ ప్రాంత వాతావరణంలో జరిగే విషయాలను తిలకిద్దాం.

ఇక్కడ 450 మంది బయలుకు ప్రవక్తలు, పెద్ద సమూహం. ఆ “450” మంది ఏమంత పెద్ద గుంపు కాదు అని ఎవరైన అనవచ్చు, బహుశ మన సంఘాల్లో ఒక సంఘం సంఖ్యలాంటిదని అనుకోవచ్చు.[6] ఇది ఒక మంచి గుంపే! ఇక్కడ ఒక విషయం మనం గ్రహించాలి, 450 మంది బాగా బలిసినవారు బాగా విరబోసుకొని అంతంత పొడుగు తలవెంట్రుకలు, ఎంతో విలువైన అంగీలు నీలివర్ణ దుస్తులతో బంగారు దారాలతో నేయబడిన అంగీలు, ధగధగ మెరిసిపోతున్నవి. వారి రొమ్ముమీద ఒక చిత్తరువు విలువైన లోహముతో దళసరిగా చేసిన సూర్యుని గుర్తు ధరించియున్నారు. వారి నమ్మకమేమంటే సూర్యుడు బయలుకు ఒక సింహాసనంలాంటివాడని. ఇక రాజు తన సపరివారంతో అక్కడే నిలిచియున్నారు.

గమనించండి యిదంతా బాగానే తీర్చబడిన సైన్య సమూహం. ఇక పగలు ముగుస్తుండగా బయలు ప్రవక్తలు పెద్దగా కేకలు వేస్తు కత్తులు ఝుళిపిస్తూ ఎంతో ఆర్భాటం చేస్తున్నారు (28 వచనం).

వేలాది మంది ఇశ్రాయేలీయులు ఈ వేడుకను తిలకిస్తున్నారు: వీరిలో ఎందరో ముఖ్యులు యింకా ఆయా ప్రాంతాలవారు. (అది స్థానికంగా జరుగుతున్నది కాబట్టి ఆ గొప్ప విశాలమైన భూభాగంలో జరిగే ఈ సంఘటనను వేలాదిమంది చూడ్డానికి వీలవుతుంది.) అక్కడ చేరిన వారు ఆకలితో అలమటించేవారు. ఒక వాస్తవం మనం మర్చిపోకూడదు – అక్కడున్నవారు బక్క చిక్కిన శరీరాలు, మూడు సంవత్సరాలకు పై కరువు తాండవమాడిన పరిస్థితుల్లో కరిగిపోయినవారు.

ఇక అవతలివైపు యెహోవా సేవకుడు, ఆయన కఠోర సందేశాన్నందించనున్న ఏలీయా నిలిచియున్నాడు. ఇక్కడ ఏలీయా గురించి మీరేమి బాధపడనవసరంలేదు. ఆయన ఇశ్రాయేలులో *దేవుని వ్యక్తి.* దేవుని ద్వారా పంపబడి, *దేవుని* పనిచేస్తున్నాడు. ఇక్కడ అంకెలు కొంతవింతగా ఉన్నట్లు గమనిస్తాం. 450కి 1 (ఒకటి), లేదా 1000కి 1 (ఒకటి). ఈ తికమక అంతా ఒకే మాటలో సరిచేసి చెప్పవచ్చు. 1000కి 1 ఒకటి కేవలం అంటే 1000 + దేవుడు “*దేవుడు* మన పక్షముననుండగా మనకు విరోధియెవడు” (రోమీయులకు 8:31; నొక్కి చెప్పింది నాది).

ఏలీయా తన అధీనంలో తానున్నాడు. ఈ ఆధ్యాయంలో అనేకసార్లు ఏలీయా మాట్లాడి నాడు. అతనెప్పుడు మాట్లాడినా అధికారంతో మాట్లాడినాడు; అది ఒక ఆజ్ఞగా నిలిచింది. “నేనిక్కడ ఉన్నానని అహాబుకు చెప్పు” అంటూ ఓబద్యాకు ఆజ్ఞాపించాడు, తర్వాత “అందరిని కర్మెలుకు సమకూర్చు” అంటూ అహాబుకు ఆజ్ఞాపించాడు. తర్వాత “ఒక యెద్దును వధించి బలిపీఠము మీద పెట్టండి” అంటూ బయలు ప్రవక్తలకు ఆజ్ఞాపించాడు. ఒక ప్రక్క ప్రజలను ఆదేశించాడు మరో ప్రక్క రాజుకు ఏదేదో ఆజ్ఞాపించాడు. అందువల్ల ఏలీయా అధికారంతో చెలాయించాడు.

నీ గృహంలో, నీవు చేస్తున్న పనిలో, నీ బడిలో, నీవు గనుక దేవుని కోసం నిలబడవలెనంటే ఈ పాఠాన్ని ఒక మాదిరిగా తీసుకో. ధైర్యం తెచ్చుకో. నీవు నీ ప్రణాళికను, నీ ఉద్దేశాలను దేవుని కోసం నిర్వహించాలంటే నీవు పరిస్థితుల్లో ధైర్యంగా నిలబడగలవు.

ఏలీయాకు ఇశ్రాయేలు ప్రజలకు మధ్య జరుగుతున్న పోరాటాన్ని మీరు తిలకిస్తున్నట్లు ఈ దృశ్యాన్ని మీ యొక్క మనసులో చిత్రించుకోండి. కర్మెలు కొండదగ్గర ఏలీయా, బయలు ప్రక్తలతోగాని, రాజులతోగాని మాట్లాడలేదు, కేవలం ప్రజలందరితో మాట్లాడినాడు. బయలు ప్రవక్తలు ఎటువంటి నిరీక్షణకూడ లేనివాళ్ళు. ఇక వాళ్ళనేదో మార్చడానికి ఏలీయా ప్రయత్నించలేదు. అతను రాజునే ప్రభావితం చేయాలని నిశ్చయించుకున్నాడు కాని మొదట అహాబును సంబోధించలేదు. ఆ సమయానికి అతని పట్టుదల ఏమంటే ప్రజలను – ప్రభావితం చేయాలని. వారిది చంచల మనసు, రాజిపడే మనస్తత్వంగల దేవుని ప్రజలు వారు.

ఏలీయా వారితో, "యెన్నాళ్ళ మట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి, బయలు దేవుడైతే వానిననుసరించుడి" అన్నాడు (21ఎ వచనం). ఇక్కడ "తడబడుట" అనేదాన్ని గూర్చి హెబ్రీ పదం యొక్క మూలార్థం చూస్తే కుంటితనం అని అర్థం. ఇంకొక RSV అనువాద ప్రకారం చూస్తే "ఎన్నాళ్ళ మట్టుకు రెండు తలంపుల మధ్య కుంటుచుంటారు" అంటున్నాడు. పుట్టినప్పటినుండి కుంటివాడైనవాణ్ణి, లేదా ప్రమాదవశాత్తు కుంటివాడైనవాణ్ణి. ఒక కాలు పొడుగు మరోకాలు పొట్టి, యిక వారి పరిస్థితి ఎలా ఉంటుందో మీరే వూహించుకొనండి. ఇక్కడ ఎలాంటి అలంకారము వాడబడిం దంటే ఒక కాలు యెహోవాను ఆరాధిస్తుంది మరో కాలు బయలును ఆరాధిస్తుంది. రెండు అతకవు సుమా! ఏలీయా అంటున్నాడు, "మీరు ఎవని సేవించెదరో మీరే నిశ్చయించుకొనండి ఇది తీర్మాన సమయం, ఎటు పోవాలో మీరే తీర్మానం చేసుకొనండి!"

ఈ రోజుల్లో మన మతవిధానాలెలా ఉన్నాయంటే ఇది కొంచెం, అది కొంచెం రకరకాల విశ్వాసాల కలగూర విధానం, కొంచెం క్రైస్తవ్యం మరి కొంచెం తూర్పు దేశ మతసంస్కృతి, ఎంతో కొంత మర్మం. ఈ "సర్వ పక్షత మతవిధానం" అదేంటో గాని అందరిని ఆకట్టుకుంటుంది. వాస్తవానికి దేవుడు యిలాంటి "సర్వపక్ష మతాన్ని ఎప్పటికీ అంగీకరించలేదు.[7] ఈ ఇశ్రాయేలు ప్రజలు యెహోవా ఆరాధనను బయలు ఆరాధనతో మిళితం చేస్తున్నారు. ఇక్కడ దైవ పక్ష వాది యిలా అంటున్నాడు, "మీరు ఏ ఒకరితోనో సరిపెట్టుకోవాలి. మీరే నిర్ణయించుకోండి. ఏ మార్గంలో వెళ్ళాలని అనుకుంటున్నారో!" అంటున్నాడు.

ఈ కదిలించలేని సవాలుకు ఆ మూక ఎలా స్పందిస్తుంది? "జనులు అతనికి ప్రత్యుత్తరముగా ఒక మాటైనను పలుకక పోయిరి" (21బి వచనం). అక్కడ చేరినవా*రందరు* ఏలీయా విధానమే సరైందని గ్రహించాలి; అంతేగాక ఈ బయలు మతాన్ని యింకా జరుగుచున్న విగ్రహారాధనను యెహోవా ఖండిస్తున్నాడని అందరు బాగా తెలుసుకోవలసియున్నది. వాళ్ళు తమ్మును తాము న్యాయంగా కనబర్చుకోడానికి ఏది చెప్పలేక పోయారు. మరొక విధంగా ఎలాంటి అవరోధాలు ఎదుర్కోడానికైనా సిద్ధంగావున్నారుగాని యెహోవాకు తమ్మును తాము అర్పించుకోడానికి మాత్రం సిద్ధంగా లేరు. వాళ్ళు కూడ అంచనావేసుకుంటున్నారు. ఒక ప్రక్క ఒకే ఒక వ్యక్తి; మరో ప్రక్క 450 మంది బయలు ప్రవక్తలు, రాజు, రాణువవారు, సైన్యసమూహాలు. కాబట్టి వారికేమి అర్థం కావడం లేదు.

ఇది నేను అనేక సార్లు చూచాను; బహుశ మీరు కూడ చూచియుండవచ్చు. ఈ

వాక్యభాగం నీవు యితరులతో కలిసి చదివినప్పుడు, వాళ్ళు నీతో వాదించియుండవచ్చు. వారి సంశయాలు తీర్చడానికి నీవు వాక్యం నుండి రెఫరెన్స్‌లు ఎత్తి చూపిస్తావు అని వారికి బాగా *తెలుసు;* అయినప్పటికి అతడు సమర్పించుకొనుటకు సిద్ధంగా లేడు గనుక, జవాబు చెప్పుటకు నిరాకరిస్తాడు - నీవు లోపల కొంత వరకు చచ్చావు. వారు దారికిరారు. ఈ విషయంలో నీవెంతో కలత చెందుతావు. ఇశ్రాయేలీయులు అలా ఉన్నారు. "ప్రజలు అతనికి ఒక్క మాటకూడ ప్రత్యుత్తరమీయలేదు."

ఏలీయా మనందరికంటె చురుకైనవాడని చెప్పాలంటే సామాన్యంగా మనకెదురైనట్లే అతనికి పరీక్షలు ఎదురైనవి, కాని అతను తట్టుకోగల్గినాడు. అతని మనసులో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉన్నది:

> అప్పుడు ఏలీయా - యెహోవాకు ప్రవక్తలైనవారిలో నేను ఒకడనే శేషించియున్నాను; అయితే బయలునకు ప్రవక్తలు నాలుగువందల ఏబదిమంది యున్నారు. మాకు రెండు ఎడ్లను ఇయ్యుడి. వారు వాటిలో ఒకదాని కోరుకొని దాని తునకలుగా చేసి, క్రింద అగ్ని యేమియు వేయకుండనే దానిని కట్టెలమీద ఉంచవలెను, రెండవ యెద్దును నేను సిద్ధము చేసి, క్రింద అగ్ని యేమియు వేయకుండనే దానిని కట్టెలమీద ఉంచుదును. తరువాత మీరు మీ దేవత పేరునుబట్టి ప్రార్థన చేయుడి; నేనైతే యెహోవా నామమును బట్టి ప్రార్థన చేయుదును. ఏ దేవుడు కట్టెలను తగుల బెట్టుటచేత ప్రత్యుత్తరమిచ్చునో ఆయనే దేవుడని నిశ్చయింపబడును (వచనాలు 22-24ఎ).

ఏలీయా యింకను ప్రజలతో మాట్లాడుచున్నాడు, బయలు ప్రవక్తలతో కాదండోయ్. దేవుడు వానను మరలా రప్పించడానికి ఏలీయాను పంపియున్నాడు (1 వచనం), కాని దేశమంతా ఒక్కసారి మారుమనస్సు అనే పరిస్థితికి వచ్చేంతవరకు అది జరుగలేదు. ఈ విధంగా ఏలీయా ఒక ప్రతిపాదన చేశాడు.

"యెహోవా ప్రవక్తలలో నేనొకడనే మిగిలియున్నాను" అంటూ మొదలు పెట్టాడతను. ఒక వందమంది ప్రవక్తలు గుహలో దాగియున్నారు (13 వచనం), కాని ఆ సమయంలో ఏలీయా ఒక్కడే ప్రవక్త *పనిని* చేస్తున్నాడు. ఇక్కడ అతని ప్రతిపాదనను వివరిస్తున్నాడు: "బయలు ప్రవక్తలు రెండు ఎడ్లను యివ్వమనండి." ఎందుచేతనంటే ఈ ప్రవక్తలంతా రాజుగారి రక్షణ లోవున్నారు, వారు వెంటనే వెళ్ళి బాగా పచ్చిక బయళ్ళకు వెళ్ళి రెండెడ్లను తీసుకొనిరాగలరు. యెద్దు అనేది బయలుకు ఉన్న చిహ్నాల్లో ఒకటి. అందువల్ల "మొట్టమొదటిగా వారినే కోరుకోమంటున్నాడు." బయలు పై యిలాంటి సవాలును విసరడంలో ఉన్న లాభం ఏంటో ఏలీయా ముందుగానే గ్రహించాడు. వారు ఆ యెద్దును వధించి ముక్కలుచేసి బలిపీఠం మీద కట్టెలపై పేర్చాలి, కాని క్రింద అగ్ని ఏమాత్రం పెట్టకూడదు. "నేను కూడ నా యెద్దును కూడ నేనావిధంగా సిద్ధం చేస్తాను" అంటూ వారికి సూచనలిచ్చాడు ఏలీయా. వాస్తవానికి చెప్పాలంటే ఒక అర్పణను యివ్వాలంటే మొట్టమొదటిగా అగ్ని రాజబెట్టాలి. తర్వాత ఏలీయా: "మీరు మీ దేవత పేరునుబట్టి ప్రార్థన చేయుడి, నేనైతే యెహోవా నామమును బట్టి ప్రార్థన చేయుదును, నా దేవుడు అగ్ని ద్వారా జవాబిచ్చే దేవుడు, ఆయనొక్కడే దేవుడు!"

ఏలీయా మొదటి సవాలు - మూడున్నర సంవత్సరాలు వర్షం లేకుండ ప్రజలు యిబ్బందులు పాలైరంటే అది బయలువల్ల జరిగింది అన్నట్లు చేశాడు. ఇప్పుడు జరుగుచున్నది కూడ బయలువల్లనే అని నిరూపణచేశాడు. వాస్తవానికి బయలు సృష్టి దేవత. ఎక్కడన్నా

ఉరిమింది అంటే బయలు గర్జించినట్లే అంతేకాదండోయ్ బయలును ఆరాధించేవారు సూర్యుడు బయలుకు సింహాసనం అని నమ్మేవారు. వారికి గనుక సూర్యుడు కనబడినాడంటే బయలును ఎలుగెత్తి ఆరాధించేవారు. ఒకవేళ బయలు గనుక సృష్టికి దేవుడైయుంటే ఆకాశంనుండి అగ్ని కురిపించడం అతనికొక చిన్న పిల్లలాటలాంటిదిగా ఉండేది.

ఏలీయా యొక్క సవాలు ఇశ్రాయేలీయుల ఊహను తాకింది. మోషే ప్రత్యక్షపు గుడారము నిలిపినప్పుడు దేవుడైన యెహోవా ఆకాశమునుండి అగ్ని కురిపించి ఆ బలిని స్వీకరించాడు (లేవీయకాండము 9:24) మరియు సొలొమోను మందిర ప్రతిష్ఠ సమయంలో కూడ (2 దినవృత్తాంతములు 7:1). "ఇది దేవుళ్ళ యుద్ధం"! అని చెప్పాలి "ప్రజలంతా ఏక కంఠంతో 'ఆ మాట మంచిదని ప్రత్యుత్తరమిచ్చిరి' "[8] (24బి వచనం).

## వేదాంతపరమైన ప్రతిఘటన (18:25-29)

బయలు ప్రవక్త ప్రవక్తలతో మాట్లాడడం ఏలీయాకు యిది మొదటి సారి: "మీరు అనేకులైయున్నారు గనుక మీరే మొదట ఒక యెద్దును కోరుకొని సిద్ధము చేసి మీ దేవత పేరునుబట్టి ప్రార్థన చేయుడి" (25 వచనం).

ఇక్కడ ఏలీయా ప్రజలను మొదటిగా సంప్రదించాడు వారితోనే మాట్లాడినాడు; యిలా చేయడంవల్ల అతనికి వారి పట్ల శ్రద్ధవున్నదని మనం గ్రహించగలం, మరో విధంగా చూస్తే ఏలీయా బయలు ప్రవక్తలను యిరికించడానికి అలా చేశాడనికూడ అర్థమవుతుంది. తన ప్రతిపాదన బాగుందా వారు దాన్ని చేయగలరా అని వారిని అడగలేదు. అది వారు చేయనన్నా చేయాలి లేదా ప్రజలముందు సిగ్గుపడాలి; ఏలీయా వారికి గొప్పగా *ఆజ్ఞయిచ్చాడు.*

ఇక మనం ఈ అర్థం లేని మతాన్ని వారి ఆవేశాన్ని కోపాగ్నిని కళ్ళారా చూడ బోతున్నాం.

మనం మనుష్యులం కాబట్టి, ఒక ఆత్మీయ సన్నివేశాన్ని చూచి అచ్చెరువుపొందుతాము, ఎలా అంటే, యిది మతపరమైన ఆసక్తి ఏదో తతాంగం కాబట్టి అలా చేశాం. మనం అనుకుంటాం, "ఈ గ్రూపు వాళ్ళయినా ఆ గ్రూపు వాళ్ళయినా కరక్టె అనుకుంటాం. ఆహా చూడండి వారెలా చేస్తున్నారో, చూడండి వారిదెంత పెద్ద గుంపో వాళ్ళెంత చురుకుగా ఉన్నారో చూడండి! అంటూ కళ్ళప్పగించి ఊపిరి సల్పని రీతిగా ఉత్కంఠతో చూస్తుంటాం." ఇక నీవు 5 గంటలు 7 గంటలు అబ్బే ఎంతపడిగాపులు కాసినప్పటికి ఈ బయలు ప్రవక్తల్లో ఏం చలనం లేని సంగతి చూడగలుగుచున్నాము!

> వారు తమకు ఇయ్యబడిన యెద్దును తీసికొని సిద్ధము చేసి, ఉదయము మొదలుకొని మధ్యాహ్నమువరకు – బయలా, మా ప్రార్థన వినుమని బయలు పేరునుబట్టి ప్రార్థన చేసిరి గాని యొక మాటయైనను ప్రత్యుత్తరమిచ్చువాడెవడును లేకపోగా, వారు తాము చేసిన బలిపీఠమునొద్ద గంతులువేయ మొదలుబెట్టిరి (26 వచనం).[9]

ఈ లోకపరమైన రికార్డుల ప్రకారం,[10] మనం గమనించగల్గితే అసలు ఈ బయలు ప్రవక్తలు ఏమి చేశారో అన్న అసలు వాస్తవాన్ని గ్రహించగలం. వారు "ఓ బయలు మా మొఱ్ఱ ఆలకించు" అని బిగ్గరగా కేకలు వేయడంతో ప్రారంభించారు. అలా ఊగిపోయే సంగీతానికి అనుగుణంతో నృత్యం చేసినంతపని చేశారు. పెద్దగా, "ఓ బయలు మా మొఱ్ఱ

నాలకించు అని" రంకెలు వేయడం మొదలుపెట్టారు. రానురాను వారి నృత్యం వెర్రివలలు వేస్తుంది. వాళ్ళంతా గిరగిర గింగిరాలు తిరుగుతూ ఆ బలపీఠం చుట్టూ తిరగడం అటూ ఇటూ గంతులువేయడం చూడ్డానికి వింతగా అనిపించింది. తలలు క్రిందికి వేశారు యిక ఆ జులుపాలు రోడ్డును పూడ్చినంతపని చేశాయి. వాళ్ళ అరుపులు పెడబొబ్బలు వారేమన్నా ఉన్మాదులుగా ఉన్నారా అన్నంత అనిపించింది, "ఓ బయలా మా సహాయానికి రమ్ము!" అంటూ అరుస్తున్నారు. ఉదయం మొదలుకొని మధ్యాహ్నం వరకు ఒకటే కేకలు.

యిక అలా వారు అరుస్తుంటే అదొక అంటు రోగంలాగా ప్రజలకు సోకినంతపనైయింది. ఇదంతా యిలాంటి పరిస్థితులకు దారితీస్తుంది అని ఏలీయాకు బాగా తెలుసు: "యిక మిట్ట మధ్యాహ్న సమయంలో ఏలీయా, 'వాడు దేవుడైయున్నాడు, పెద్ద కేకలు వేయుడి; వాడు ఒకవేళ ధ్యానము చేయుచున్నాడేమో, దూరముననున్నాడేమో, ప్రయాణము చేయుచున్నాడేమో, వాడు నిద్రపోవుచున్నాడేమో మీరు ఒకవేళ లేపవలసియున్నదేమో' అని అపహాస్యము చేసెను" (27 వచనం).

ఈ వచనం చాలా వింతగా కనబడుతుంది కదూ; ఏలీయా ఒక వింతైన విషయాన్ని చేశాను అని చెబుతున్నాడు. అతను అలా చెప్పుకోవడం సబబుగానే ఉంటుంది. ఇక్కడ ఈ విగ్రహారాధికుల దేవుళ్ళ, దేవతలు, తమను గొప్ప చేస్తాయి అని వారిలో ఉన్న మానవతా శక్తి సామర్థ్యాలను పెంచి పదిమందికి కనబరుస్తాయని వారి ఉద్దేశం. వారి దేవుళ్ళ దేవతలు మనుష్యులను బాగా ఆకట్టుకుంటాయని మనుష్యుల్లాగే వారి శరీర అంగాలు పనిచేయుచున్నట్లు భ్రమ కలిగిస్తారు.

ఈ విషయాలను వింతైన రీతిగా మాట్లాడడంలో ఎంతో ప్రత్యేక ఆవశ్యకమైయున్నది. అలంకార రీతిగా చెప్పాలంటే ఏలీయా వాళ్ళ నెత్తిన బక్కెటూ చన్నీళ్ళుకుండ పోతగా పోసినంత పని చేశాడు. ఈ సందర్భంలో ఇంకా అది చాలక, "ఓహో యిది చాలా వింతగా ఉందే?" అని అంటున్నాడు ఏలీయా.

"పెద్దగా కేకలు వేయండి! మీరు గనుక బయలు ఒక దేవుడని భావిస్తే అతనితో సమస్యలేదు. అసలు సమస్య మీతో ఉంటుంది. దాన్ని బట్టి చూస్తే మీరు అరవవలసినంతగా అరవడంలేదనే మాట అతను వినేరీతిగా అరవడం లేదని" అపహసించాడు.

"బహుశ ఏదైనా వేరే పనిలోయున్నడా" లేదా అతని "గమనము ఎటో ఉందన్నమాట." ఇప్పుడు ఒక వ్యక్తి గురించి ఆలోచించండి, ఎవడైనా ఫుట్‌బాల్ అనే ఆట టీవిలో తదేకంగా తిలకిస్తూ దాంట్లో లీనమైన భర్తను భార్య పిలుస్తూ అతని గమనాన్ని తనవైపుకు మల్లించుకోవాలని ప్రయత్నించడం లాంటిది, బహుశ "బయలుగారు ఏదో గొప్ప క్రీడను తిలకిస్తున్నట్లు."

"ఏమైనా బైటకు వెళ్ళాడా." "బైటకు వెళ్ళడం" అంటే హెబ్రీ పదమునకు అర్థం బైబిలు సమయాల్లో "దొడ్డికి ఎళ్ళినాడేమో" అని కూడ గ్రహించవచ్చు. కొంతమంది వ్యాఖ్యానకర్తలు ఈ భావాన్నే వ్యక్తపరచారు. తిండికోసం తంటాలు పడుతున్నాడేమో, "తన కడుపుకోసం వెతుక్కుంటు పోయినాడేమో." ఏలీయా సూచించి ఉండవచ్చు.

"ఒకవేళ ప్రయాణంలో ఉన్నాడేమో." "ఈ ఎండ తట్టుకోలేక నీడచల్లదనాన్ని వెతుకుంటూ వెళ్తున్నాడేమో" లేదా అతను "గాఢ నిద్రలోయున్నాడేమో లేపండి." బహుశ నిద్ర మాత్రలు బాగా రెండు మోతాదుల్లో వేసుకొన్నాడేమో!

ఏలీయా ఇక్కడ ఎగతాళి చెయ్యడంలో రెండు ఫలితాలున్నాయి: ఒక ప్రక్క ఇశ్రాయేలు భావోద్వేగులు కాకుండుటకు, మరో ప్రక్క బయలు ప్రవక్తలను రేపడానికి అయివుంటుంది!

> వారు మరి గట్టిగా కేకలు వేయుచు, రక్తము కారుమట్టుకు, తమ మర్యాద చొప్పున కత్తులతోను శస్త్రములతోను తమ దేహములను కోసికొనుచునుండిరి. ఈ ప్రకారము మధ్యాహ్నమైన తరువాత అస్తమయ నైవేద్యము అర్పించు సమయమువరకు వారు ప్రకటన చేయుచు వచ్చిరి గాని, మాటయైనను ప్రత్యుత్తరమిచ్చువాడైనను లక్ష్యము చేసినవాడైనను లేకపోయెను (వచనాలు 28, 29ఎ).

బయలుయొక్క అబద్ధ ప్రవక్తలు, ఒకటి, రెండు, మూడు స్థాయిల్లోకి పూనకంలోకి వెళ్ళిపోయారు, వాళ్ళ వెర్రి కేకలు సైతాను పెడబొబ్బలుగా మారిపోయాయి. వారి శరీరాన్ని కొరడాతో కొట్టుకుంటూ బాగా పదునైన ఆయుధాలతో వాళ్ళ శరీరాలు కోసుకుంటున్నారు. ఇకవారి శరీరాలు రక్తసిక్తమై మరి చెమటతో ఆ రక్తం సమ్మిళితమై చూడ్డానికి ఎంతో భయంకరంగా ఉంది. బహుశ నీవు గనుక అక్కడ నిలబడియుంటే వాళ్ళు ఎగురుతూ అరుస్తూ ఉన్నప్పుడూ ఆ రక్తపు చుక్కలు నీపై పడియుండేది.

వాళ్ళు "ప్రవచించడం" మొదలు పెట్టారు. (ఇక్కడ "ప్రవచించడం" అంటే NASBలో "వాగడం" అని అర్థం వస్తుంది. హెబ్రీ భాషాంతర ప్రకారం "ప్రవచనం" అని అర్థం), వాళ్ళ భాష ఏంటో అంతా తారుమారుగా ఉంది. ఎక్కడలేని ఉద్వేగంతో పూనకం వచ్చినంతగా వూగి పోయారు, కేరింతలు కొడుతున్నారు. అంతా గందరగోళ పరిస్థితులు ఆవరించాయి, వాళ్ళు "పరవశంతో పలుకుతున్నారు" అంతా గలిబిలి అపస్మారక స్థితిలో వారున్నట్లు కళ్ళకు కట్టినట్టుగా కనబడుతుంది.

చివరకు వాళ్ళు నేలమీద కూలిపోయారు. 450 మంది ప్రవక్తలు, ఎంతో విలువైన దుస్తులు ఆందాల అంగీలు ధరించినవారు, రక్తసిక్తమై చెమటలు రక్తాలు కారుస్తూ నేలకూలి మట్టిలోపొర్లి మంటి బొమ్మల్లా తయారయ్యారు. ఇదంతా ఆరు లేక ఏడు గంట్ల వ్యవధిలో జరిగిన రభస, పిచ్చి ప్రయత్నాలు. (ఇక్కడ ఒక వాస్తవాన్ని ఖచ్చితంగా చెప్పతప్పదు: ఈ ప్రవక్తలు యిన్ని గంటల పాటు యింత రాద్ధాంతం చేయగలిగినారంటే వారెంత ఆరోగ్యంగా బలిసిన దృఢకాయలు అయ్యుంటారని!)

తర్వాత మనకొక విచారకరమైన వ్యాఖ్యానం వింటున్నాం: "మాటయైనను ప్రత్యుత్తరమిచ్చువాడైనను లక్ష్యము చేసినవాడైనను లేకపోయెను" (29బి వచనం).

ఇక్కడ నమ్మకత్వం గురించి మనం ఒక మాట గ్రహిద్దాం. ఇక్కడ మత సంబంధమైన విధానంలో చూచినట్టయితే నమ్మకత అనేది ఈ విధానంలో చాలా మంచిదన్నది సత్యాన్ని తప్పు చెబుతుంది. ఎవరైనా సరేవారిలో ఈ నమ్మకత్వం అనేది ఉన్నట్లయితే వాళ్ళు ఏమి నమ్ముచున్నారో లేదా వాళ్ళు ఏమి చేస్తున్నారో అన్న విషయం లోకం పట్టించుకోదు. అలాంటప్పుడు ఈ బయలు ప్రవక్తలు యొక్క నమ్మకత్వం ఏంటో ఈ మట్టిలో పొర్లుచున్న ఈ బయలు ప్రవక్తలను చూస్తే మనకు అర్థమవుతుంది. ఇదంతా వృథా అని అర్థమవుతుంది, ఏదో నమ్మకంగా ఉన్నంతమాత్రాన సరిపోదు; బైబిలు ప్రకారమైన నమ్మకత్వం నిజమైన నమ్మకత్వం అని మనం గ్రహించాలి.

## ఒక నిశ్చయమైన ప్రతిఘటన (18:30-35)

ఇక ఇప్పుడు ఏలీయా యొక్క అవకాశం, “అప్పుడు ఏలీయా – నా దగ్గరకు రండని జనులందరితో చెప్పగా జనులందరును అతని దగ్గరకు వచ్చిరి” (30ఎ వచనం). గడచిన ఆరు ఏడు గంటల్లో అందరూ చిందర వందర అయ్యారు, కాని ఏలీయా వారందరిని మరలా సమకూర్చాడు.

“అతడు క్రింద పడద్రోయబడియున్న యెహోవా బలిపీఠమును బాగుచేసెను” (30బి వచనం). వాళ్ళు దేవుని బలిపీఠాన్ని కూల ద్రోసి, బయలుకు అషేరాకు బలిపీఠాలు కట్టినారు, కాని ఏలీయా అయితే ప్రభువగు యెహోవాకు బలిపీఠాన్ని కట్టినాడు. తర్వాత *పునరుద్ధరణకు* పూనుకున్నాడు. అతనేమి కొత్త చట్టాన్ని తీసుకొని రాలేదు కాని ఉన్నదాన్నే పునరుద్ధరించాడు. “యెహోవా వాక్కు ప్రత్యక్షమై – నీ నామము ఇశ్రాయేలగునని వాగ్దానము నొందిన యాకోబు సంతతి గోత్రముల లెక్క చొప్పున పండ్రెండు రాళ్లను తీసుకొని ఆ రాళ్లచేత యెహోవా నామమున ఒక బలిపీఠము కట్టించి” (31 వచనం).

ఇక్కడ ఏలీయా పది రాళ్లు వాడలేదు, ఇశ్రాయేలీయుల పదిగోత్రాలు గుర్తింపుగా, ఏలీయా ఇక్కడ పండ్రెండు రాళ్లు వాడుకున్నాడు. ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రాలకు ప్రాతినిధ్యం చేశాడు. ప్రజలైతే విడిపోయారు కాని దేవుడు వారిని తిరిగి సమకూర్చుచున్నాడు, కలుపుతున్నాడు. ఇక్కడ ఈ పండ్రెండు గోత్రాలు ఇశ్రాయేలీయులు అను గొప్ప జనాంగా చెలామణి అవుతున్నప్పుడు దేవుడు తగు సమయంలో ఏలీయాను వాడుకున్నాడనటంలో ఏ సందేహము లేదు.

> ఆ రాళ్లచేత యెహోవా నామమున ఒక బలిపీఠము కట్టించి, దానిచుట్టు రెండు మానికల గింజలు పట్టునంతగా లోతుగా కందక మొకటి త్రవ్వించి. కట్టెలను క్రమముగా పేర్చి యెద్దును తునకలుగా కోసి ఆ కట్టెల మీద ఉంచి, జనులు చూచుచుండగా – వారు నాల్గు తొట్ల నిండ నీళ్లు నింపి దహనబలి పశు మాంసముమీదను కట్టెలమీదను పోయుడని చెప్పెను. అదియైన తరువాత – రెండవ మారు ఆ ప్రకారమే చేయుడని అతడు చెప్పగా వారు రెండవమారును ఆలాగ చేసిరి; – మూడవ మారును చేయుడనగా వారు మూడవ మారును చేసిరి; అప్పుడు ఆ నీళ్లు బలిపీఠము చుట్టును పొర్లిపారెను; మరియు అతడు కందకమును నీళ్లతో నింపెను (వచనాలు 32–35).

ఇక్కడ “గింజలు అన్న వాటి సైజు” ఎంతవుందో తెలియదు గాని. అదైతే ధాన్యమంతా కలిసి పెద్ద పరిమాణమే సుమా! అక్కడ తొట్టి సైజు ఎంత మనకు తెలియదుగాని అతి పెద్దవైయుండవచ్చు. పన్నెండు తొట్ల నీళ్లు ఆ బలిపీఠాన్ని పూర్తిగా *తడిపివేసింది.*

ఆక్షేపించేవారు ఎగతాళి చేస్తున్నారు, “ఇక్కడ మూడున్నర సంవత్సరాల కరువు కట కటలాడుతుంటే వీరు ఇన్ని నీళ్ళు ఎలా తేగల్గినారండోయ్” అంటున్నారు. సరే ఏదియేమైనా కిద్రోను వాగు (40 వచనం), చాలా దగ్గరలో యున్నది, దానినుండి లెక్క లేనన్ని నీటి బుగ్గలు వూరుతున్నాయి.[11] కర్మెలు కొండ కూడ మధ్యదరా సముద్ర తీరానికి కుడివైపున ఉన్నది. వాస్తవానికి ఆ నీరు త్రాగుటకు పనికిరాదు గాని, బాగా ఆర్పడానికి తడవడానికి బాగుగా పనికివస్తుంది. ఒకసారి మా కుటుంబం 1968లో, ఆస్ట్రేలియాగుండా ఓడలో ప్రయాణం చేశాం. అక్కడ దగ్గరలో ట్యాంకులో నిల్వజేసిన నీళ్లు త్రాగినాము, ఆ సముద్రం నీళ్లతో స్నానం

చేశాము, ఇక సముద్రం దగ్గరే ఉన్నదంటే ఎవరైనా ఎన్ని నీళ్లైనా సరఫరా చేసుకోవచ్చు!

ఇక్కడ ఆ తర్వాత బలిని మరియు దాని చుట్టు ఉన్నవాటిని చుట్టూ తడపడమెందుకో? అంటే యిక్కడ ఏమియు మంత్రతంత్రాలేమియు లేవని. ఆ బలికి అగ్ని రాజపెట్టడానికి ఏ గారడీ విద్యలు పనికి రావని చెప్పడానికి. ఇక ఈ అన్య జనులైన యాజకులు అగ్ని రాజబెట్టుకొని కాలేకాలే బొగ్గును ఊదుకొంటూ ధూపద్రవ్యాలు వేసుకోడానికి, ఏలాంటి ఆస్కారం లేదు. (చాలమంది చరిత్రకారులు ఏమి చెబుతారంటే, ఈ యాజకులంతా కలిసి ఈ బలిపీఠం క్రింది రంధ్రంచేసి గుంటత్రవ్వి మధ్యభాగంలోకి ఒక యాజకుణ్ణి దించి అతని ద్వారా మర్మంగా అగ్ని రాజబెట్టుటద్వారా అదేదో మంత్రంలా అనిపించింది. అందరి మనస్సులు దోచి మోసగించునట్లుగా జరిగేది. అయితే ఈ తతంగం అంతా జరిగి నిజమైన అగ్నితో ఈ బలిని కాల్చే సమయం ఆసన్నమయ్యేసరికి ఆ యాజకుడు ఎంతో ప్రాణాంతకంగా సతమతమయ్యేవాడట.)

ఏలీయా ఆ స్థలాన్నంతా తడిపి ముద్ద జేశాడు. అంటే ప్రజలు సరైన తీర్మానం తీసుకోడానికి వారిని సంసిద్ధులుగా చేస్తున్నాడన్నమాట.

## ప్రార్థనా పూర్వకమైన ప్రతిఘటన (18:36-39)

ఇక్కడ ఏలీయా తన దేవుని సన్నిధిలోకి మరల వచ్చాడు. ఇక్కడ బయలు ప్రవక్తలు ఆరు లేక ఏడు గంటల పాటు ఏకధాటిగా కేకలు కేరింతలు బొబ్బలు పెట్టారు. ఏలీయా అయితే ఒక చిన్న సంక్షిప్త ప్రార్థన రెండు వచనాలు చేశాడు. ఇదేమి అపస్మారం కాదు. అది ఒక చిన్న విశ్వాసపు నిరీక్షణా ప్రార్థన. (నేనేమని ఊహించుకుంటున్నానంటే, ఏలీయా ఈ ప్రార్థన చేయకముందు ప్రజలందరిని ప్రక్కకి జరిగిపొమ్మని కోరియుంటాడని!)

> అస్తమయ నైవేద్యము అర్పించు సమయమున ప్రవక్తయగు ఏలీయా దగ్గరకు వచ్చి యిలాగు ప్రార్థన చేసెను – యెహోవా, అబ్రహాము ఇస్సాకు ఇశ్రాయేలుల దేవా, ఇశ్రాయేలీయుల మధ్య నీవు దేవుడవై యున్నావనియు, నేను నీ సేవకుడనైయున్నాననియు ఈ కార్యములన్నియు నీ సెలవుచేత చేసితిననియు ఈ దినమున కనుపరచుము. యెహోవా, నా ప్రార్థన ఆలకించుము, యెహోవావైన నీవే దేవుడవైయున్నావనియు, నీవు వారి హృదయములను నీ తట్టుకు తిరుగజేయగలవనియు ఈ జనులకు తెలియునట్లుగా నా ప్రార్థన అంగీకరించుము (వచనాలు 36, 37).

“వెంటనే యెహోవా అగ్ని[12] దిగి, దహనబలి పశువును కట్టెలను రాళ్లను బుగ్గిని దహించి కందకమందున్న నీళ్లను ఆరిపోచేసెను (38 వచనం). గతంలో నేనెంతో అట్టహాసం చేశాను. రాళ్లు అగ్ని రాజబెట్టగలవని దాన్ని ఆర్పడానికి మట్టి చల్లవలెనని కాని, ప్రభువునుండి దిగివచ్చిన అగ్ని, రాళ్లను మట్టిని అంతటిని యిట్టే దహించి వేసింది! ఆహా ఆ వేడుక చూడడానికెంత వింతగా ఉందో ఎంత గొప్ప సన్నివేశంగావుందో! చూస్తున్న ప్రేక్షకులంటున్నారు అగ్ని గంధకాలను యెజెబెలు వరకు వ్యాపించడం వారు చూచారని అది అనేకమైళ్ళ వరకు వ్యాపించినది అంటున్నారు. యెజ్రెయేలు, యెజెబెలు నివాసస్థలం (1 రాజులు 18:46; 19:1)!

ఈ ప్రజానీకం మీద దాని యొక్క ప్రభావమేంటి? ”అంతట జనులందరును దాని

చూచి సాగిలపడి – యెహోవాయే దేవుడు, యెహోవాయే దేవుడు అని కేకలువేసిరి" (39 వచనం). ఇక్కడ "ప్రభువు" అనేది ప్రతి అక్షరము NASBలో పెద్ద అక్షరాలతోవున్నది, అనగా అది ఆ యొక్క పరిశుద్ధ దేవుని సూచనగా ఉన్నది అనగా "యెహోవా." ప్రజలందరు "యెహోవాయే దేవుడంటు" కేకలు వేశారు! బయలు దేవుడు కాదు; యెహోవాయే దేవుడు! కొన్ని సంవత్సరాలవరకు, ప్రజల నోట ఈ మాట రాలేదు. ఇప్పుడు వారి నోట రావడం వారి పెదాలు యెహోవా నామాన్ని ఉచ్ఛారణ చేయడం ఇదే మొదటిసారి. వారి తీర్మాన రాహిత్యం అనేది యిక మటుమాయమై పోయింది!

## అభ్యాస సిద్ధమైన ప్రతిఘటన (18:40)

ఈ కథ ముగించాలంటే మనం 40వ వచనం తప్పనిసరిగా చదవాలి: "అప్పుడు ఏలీయా – ఒకనినైన తప్పించుకొనిపోనియ్యక బయలు ప్రవక్తలను పట్టుకొనుడని వారికి సెలవియ్యగా జనులు వారిని పట్టుకొనిరి. ఏలీయా కీషోను వాగు దగ్గరకు వారిని కొనిపోయి, అక్కడ వారిని వధించెను."

జోసెపెస్ అనే గ్రంథకర్త "ఏలీయా ఆజ్ఞకు ప్రజలేం చేశారు" అన్నదాన్ని గొప్ప వివరణాత్మకంగా వ్రాశాడు.

యింత క్రూరంగా కనిపించే విషయం మనలను కలతపరచింది. రాబోయే పాఠాల్లో మనం ఎన్నో విషయాలను సుధీర్ఘంగా చదువబోతున్నాం; ప్రస్తుతానికి మాత్రం కొన్ని వ్యాఖ్యానాలు చూద్దాం: అబద్ధ ప్రవక్తల్ని చంపేయాలని ధర్మశాస్త్రం ఆజ్ఞాపిస్తుంది (ద్వితీయోపదేశకాండము 7:1–5; 13:13, 14). ఇది కేవలం ఒక రాజు ద్వారానే జరగాలి, కాని అలా జరగలేదు; వాస్తవానికి ఆ ప్రవక్తలందరు రాజుగారి అధీనంలో పోషణలో ఉన్నారు. ఏలీయా మరో మారు మనుష్యులు దేవుని చట్టాన్ని గౌరవించాలని వ్యక్తం చేస్తున్నాడు.

దీన్ని మరో కోణంలో చూడాలంటే, దేశంలో ఏదో పెద్ద మాయ రోగం విజృంభించి ఉంది. ఒక వైద్యుడు మరణకరమైన క్యాన్సరుకు ఎలా వైద్యం చేస్తాడు? అతడు దానిలో కొంతభాగాన్ని మాత్రమే తీసివేయడు సుమా. కాని దాన్ని పూర్తిగా రూపుమాపడానికి ప్రయత్నిస్తాడు. వీలయితే దాని చుట్టూవున్న వేరేవేరు చెడిపోయిన కణాలను సైతం తీసివేయడానికి ప్రయత్నిస్తాడు. ఏ విధంచేతనైనా ఆ రోగిని బాగుచేయడానికి శతవిధాల ప్రయత్నిస్తాడు. ఇప్పటిదాక జరిగింది అదే.

## ముగింపు

18వ అధ్యాయమెంతో ఆసక్తిదాయకంగా ఉంటుంది; ఇది ఇశ్రాయేలీయులు చేయవలసిన "తీర్మాన సమయం." నేడు మనకు తీర్మాన సమయమిది.

కర్మెలు పర్వతం మీద మూడు గుంపులు కలుసుకున్నవేళ. వాస్తవానికి ఎక్కడైనా సరే కావలసినంత మంది వ్యక్తులు గనుక సమకూడితే అంతే సంఖ్యలో కలుస్తారు.

మొదటిగా, ఏలీయాలాంటి వ్యక్తులు. దేవుని పూర్తిగా సమర్పించుకున్నవారు, ఆయన చిత్తాన్ని మాత్రమే నెరవేర్చడానికి సమర్పించుకున్నవారు. దురదృష్టమేమంటే, వారు చాలా చిన్న గుంపు. అయితే, మాత్రం వారు, దేవుడు వాడుకోగలిగినవారు, దేవుడు చూస్తున్నది కూడ యిలాంటివారినే.[13] ఉదాహరణకు ఈ రోజు మన ఆరాధనా కూడికల్లోనికి ప్రభువు వచ్చి

తను వాడుకోడానికి, ఒక స్త్రీ, పురుషుడు, బాలుడు బాలిక కావాలని కోరుకున్నాడనుకోండి. దేవుడే స్వయంగా తన వ్రేలు చూపుచు "ఇదిగో నీవే నీవే నాకు కావాలి; నిన్ను నా సేవకోసం వాడుకుంటానని చెప్పగలడా"? దేవునికి స్తోత్రములు. ఈ రోజున అలాంటి వారు కూడ మన సంఘాల్లో ఉన్నారు: స్త్రీలు, పురుషులు, బాలురు, బాలికలు దేవుడు తమను వాడుకోవాలంటూ కోరుకునేవారు.

రెండవదిగా, బయలు ప్రవక్తలాంటివాళ్ళు కూడ లేక పోలేదు, అవినీతితో ఏకీభవించేవాళ్ళు పాపంతో వారి హృదయాలను కఠినపరచుకున్న స్వభావాలుగల వాళ్ళందరిని మార్చడానికి ఏలీయా ప్రయత్నాలేమి చేయలేదు. విచారకరమైన సంగతేమంటే మన సమాజాల్లో యిలాంటి వ్యక్తులు ఎప్పుడు ఉంటూనే ఉంటారు. అలాంటి వాళ్ళు బోలెడన్ని ప్రసంగాలు వింటున్నారు గాని సత్యమును వారు వెతకడం లేదు. వారితో వారి ఆత్మ స్థితిని గూర్చి కొంతవరకైనా మాట్లాడాలి. వాళ్ళతో మనం ఏదైనా చెప్పాలంటే వాళ్ళు "పోనీయండి నన్నొదిలిపెట్టండి! నాకేం ప్రసంగాలు చేయవద్దు!" అంటారు.

ఇక మూడో గుంపు గురించి చూద్దాం, ఇది చాలా పెద్ద గుంపు: ఇశ్రాయేలియుల్లో చీలిక గుంపు. ఎప్పుడు రెండు తలంపుల మధ్య తడబడుచున్నారు. వాళ్ళు అటు బాగా చెడిపోయినవాళ్ళు కాదు, అటు బాగా మంచివాళ్ళూ కాదు. యిలాంటి గుంపుతోనే ఏలీయా మాట్లాడినాడు; యిలాంటివారిపట్ల అతనికి కొంత పట్టింపున్నది; యిలాంటివారితోనే తీర్మానం చేసుకోండి అంటూ ఏలీయా సవాలు చేశాడు.

మనలో కూడ కొందరు యిలాగే రెండు తలంపుల మధ్య తడబడడం లేదా చెప్పండి ఆత్మీయంగా కుంటుబడియుండలేదా? మనకివ్వబడుచున్న సవాలు ఆ రోజుల్లోనే ఏలీయా యిచ్చాడు: కాబట్టి నీవెవరిని సేవించెదవో నిశ్చయించుకో! ఒకవేళ నీకు శక్తి సామర్థ్యాలే దేవుడైయుంటే, యోహోవాను మరచి శక్తినే ఆశ్రయించుకో. నీకు పలుకుబడి పేరు ప్రతిష్ఠత గనుక దేవుడైతే యెహోవాను మర్చిపోయి వాటినే పట్టుకొని వ్రేలాడుచుండుము. యిక డబ్బే గనుక నీకు దేవుడైయుంటే యెహోవాను మరిచి నీ డబ్బునే హత్తుకో. యెహోవాయే గనుక నీ దేవుడైతే ఆయన్నే *సేవించు*! నీ మనసులో నిశ్చయత చేసుకొనవలసిన సమయమిదే: "ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు!" (మత్తయి 6:24).

మనలో ప్రతివారం, స్త్రీ గాని పురుషుడు గాని, "**ప్రభువే** దేవుడు; **ప్రభువే** దేవుడు!" అంటూ ఆయనకు సమర్పించుకున్నట్లయితే ఎంత అద్భుతంగా ఉంటుంది. ఇదే రీతిగా చూచినట్లయితే ఆమెగాని అతడుగాని తానుచేస్తున్న పనిలో, లేదా బడిలో, బాగుగా ప్రభువునకు సమర్పించుకొని దేవుని ప్రజగా జీవించినట్లయితే ఎంతో మేలు ఎంతో మనోహరంగా ఉంటుంది. దేవుడు వాడుకునే మనుష్యులు వారే. వారి వారి పరిథిలో వారు ప్రభావితులైయున్నారు.

ఆకాశంనుండి ఏదో అగ్ని దిగివచ్చి మనం తీర్మానాలు చేయడానికి సహకరించదు సుమా! కాని మనం అనుదినం దేవుని వాక్యమును చదువుచున్నాము, ఆ వాక్యము శక్తిగలదని నమ్ముచున్నాము (రోమీయులకు 1:16). యిర్మీయా "అది అగ్నిలాంటిదని" అంటున్నాడు (యిర్మీయా 5:14; 23:29; విలాపవాక్యములు 1:13). నీ ఎముకల్లో ఈ అగ్ని మండుచున్నట్లు గ్రహిస్తున్నావా?

"దేవుని వాక్యం సత్యమైనది! యెహోవా*యే* దేవుడు! ఆయనకు మాత్రమే నేను విధేయత

చూపాలి!" అని నీవు తప్పక చెప్పగలవని నా నిరీక్షణ.

---

సూచనలు

[1]"మూడవ సంవత్సరమందు" అనే మాటను కొందరు బైబిలు విమర్శకులు కొంత తప్పుపట్టాలని ప్రయత్నించారు. కరువు మూడున్నర సంవత్సరములు ప్రబలింది అని క్రొత్త నిబంధన చెబుతుంది. ఏలీయా కెరీతు వాగు దగ్గర ఒక సంవత్సరం గడిపినాడు తర్వాత రెండున్నర సంవత్సరములు సారెపతులోవున్నాడు. కాబట్టి యిదంతా కల్పితే మూడున్నర సంవత్సరాలు అవుతుంది. [2]ఈ కథలోని వివరాలను ప్రసంగములో చెప్పుటకు సమయము చాలదు. ఎక్కువ వివరాలకు ఈ పాఠములో చూడు. [3]యిక్కడ బహువచన రూపం వాడబడింది. ఎందుకంటె ఒక ప్రక్క బయలు మరో ప్రక్క అషేరాదేవి పూజలు పునస్కారాలెన్నెన్నో ప్రవేశపెట్ట బడినవి కాబట్టి. [4]1800 సంవత్సర కాలంలో అమెరికాలో ఒక సంగీత వాయిద్యాలను దేవున్ని ఆరాధించడానికి ప్రవేశపెట్ట బడినది. ఆ సంగీత వాయిద్యాన్ని పరిచయం చేసినవారేమంటున్నారంటే ఎవరైనా దీనికి వ్యతిరేకంగా ఆరోపణలు గనుక చేసినట్లయితే వారు విభేదాలకు కారుకులవుతారు అని. ఎవరైతే వ్యతిరేకిస్తున్నారో వారు, "నీవే ఈ విభేదాన్ని కల్గించినది!" (రోమీయులకు 16:17) అని జవాబిచ్చారు. [5]"కర్మెలు" అంటే "వనభూమి" లేదా "ఉద్యాన వనము" అని అర్థం. ఉత్తర ఇశ్రాయేలు ప్రాంతంలో యిది ఎంతో సారవంతమైన ప్రదేశము. కర్మెలు "పర్వతం" పన్నెండు మైళ్ళంత పొడవైన కొండల వరుస యిక్కడ బయలు ప్రవక్తలు కలుసుకున్న చాలా ఎతైన ఈ స్థలాన్ని యిప్పుడు ఎల్ ముహరకా అని పిలుస్తున్నారు. దాని అర్థం "దహించు స్థలము." [6]నీ సంఘంలో ఎంత మంది హాజరైనారో లెక్కించి, దాన్ని రెండంతలు చేసి దానినుండి తీసికొనుటకు ఏమైనా తికమక చేయండి గాని ఎలాగైనా మొత్తం 450 సంఖ్య కావాలి. [7]Clyde M. Miller, *First and Second Kings,* Living Word Commentary (Abilene, Tex: A.C.U. Press, 1991), 7:272. [8]దీనికి హెబ్రీ అర్థం "వాక్కు మంచిది" అని. [9]"గంతులెయ్యడం" అనే మాటకు 21వ వచనం ప్రకారం సమానమైన హెబ్రీ పదం "వెనుకాడుట" అని. ఈ రెండింటికి అక్షరార్థంగా "కుంటడం" అని అర్థం. అంటే వాళ్ళు "బలిపీఠం మీద కుంటుకుంటూ నడిచారు" అని. వారు అక్కడ చేస్తుందంతా వికారమైన చేష్టలు అని చెప్పాలి. [10]వ్రాతల ప్రకారం బయలు ఆరాధన, ఇంకా యితర జరుగుతున్న వివరాల వ్రాతలు కలగలుపుచేయడంలాంటిది.

[11]ఈ వాగు యిప్పటికీ పారుతునే ఉంది. అరబిక్ బాషలో "వధించబడిన నదీతీరమని" అర్థం. పాలస్తీనాలో యిది చాలా ప్రాముఖ్యమైన నది. యొర్దాను కంటె చిన్నది. [12]అది కేవలము మెరుపు అని విమర్శకులు అంటున్నారు. యిది అంతాయింత మామూలు మెరుపు కాదని మనం రెండు కారణాల ద్వారా గ్రహించవచ్చు: (1) యిది రాళ్ళను దుమ్మును సైతం కరిగింపజేసింది, మామూలు మెరుపైతే అది చేయగల్గేది కాదు. (2) అది మేఘాలులేని ఆకాశంనుండి దిగివచ్చింది (43 వచనం). [13]మీకు సమయమున్నట్లయితే, యెహెజ్కేలు 22:23-30వరకు చూడుము.

## దృశ్య సాధనాల-నోట్స్

ఈ పాఠములోని సంఘటనలను, సన్నివేశాలను గురించి వివరిస్తున్నప్పుడు ప్రసంగీకుడుగా లేక ఉపాధ్యాయుడుగా నీకు నీవే ఒక "దృశ్య సాధనముగా" నీ మాటల ద్వారా, శరీర కదలిక ద్వార వారిని ఉత్యేజపరచు. ఒకే మాటలో చెప్పాలంటే నీవు దాంట్లో పూర్తిగా లీనమైనంతగా ప్రవర్తించవలెను.

## పాఠం యొక్క సంక్షిప్త వర్ణన

### పరిచయం

A. 1 రాజులు 18వ అధ్యాయం బైబిల్లోని ప్రాముఖ్యమైన అధ్యాయాల్లో ఒకటి.

B. ఈ అధ్యాయంలో పలు రకాలైన *ప్రతిఘటనలను* మనం చూస్తాం. ఏలీయా ఒకరిని లేక ఎక్కువ మందిని ఎదుర్కోవడం మనం చూస్తున్నాం.

## I. దైవిక ప్రతిఘటన (18:1, 2ఏ)

A. *దేవుడు* ఏలీయా మధ్య దైవిక ప్రతిఘటన.

B. దేవుడు "వెళ్ళు" అంటున్నాడు, ఏలీయా విధేయుడయ్యాడు.

## II. దైవానుగ్రహముతో కూడిన ప్రతిఘటన (18:2బి–16)

A. ఈ వచనాలు ఏలీయా అహాబులు కలుసుకున్న సందర్భాన్ని కథా రూపకంగా వివరిస్తున్నాడు. *ఓబద్యా* ఏలీయాలు ఎదురెదురైన సందర్భమిది.

B. అహాబు సేవకుడైన ఓబద్యా అహాబు రాజు యొక్క పశువులకోసం ఎక్కడైనా పచ్చిక దొరుకుతుందేమో చూడ్డానికి వెళ్ళినాడు. అలా వెళ్ళినప్పుడు ఏలీయా అతని కెదురుపడినాడు "ఇదిగో ఏలీయా ఇక్కడ ఉన్నాడని" నీవు అహాబుకు చెప్పుము అన్నాడు (11 వచనం). ఈ విషయం ఓబద్యాను భయకంపితం చేసింది (వచనాలు 9–12), కాని ఏలీయా అతని ధైర్యపరుస్తున్నాడు (వచనం 15).

## III. రాజ ప్రతిఘటన (18:17–20)

A. అహాబు ఏలీయాలు ముఖాముఖిగా ఎదురయ్యారు. అది మూడు సంవత్సరాల తర్వాత జరిగింది. ఆ బీదత్వానికంతటికి ఏలీయా కారణమని అహాబు అతన్ని నిందించాడు (2బి–17 వచనాలు). అంత మాత్రాన ఏలీయా ఏం చిన్నబుచ్చుకోలేదు (18 వచనం). (యిక్కడ ప్రజలే దేవునికి అవిధేయులైనారు. యిలా పరిస్థితులు మారడానికి వారే కారణం; అంతేగాని వారిని వ్యతిరేకించేవారి ద్వారా అలా జరుగలేదు! చూడు రోమీయులకు 16:17.)

B. కర్మెలు పర్వతం మీద బయలు ప్రవక్తలను సమకూర్చవలసిందని ఏలీయా అహాబుతో అన్నాడు (19 వచనం).

   1. కర్మెలు పర్వతం ఎంతో పవిత్రమైన క్షేత్రమని అనేకులు భావించారు.
   2. ఇది ఎంతో ఎత్తైన ప్రదేశం. అక్కడ విగ్రహారాధనా స్థలాల్లో నిజమైన దేవుని ఆరాధన చోటు చేసుకుంది.
   3. ఇది ఒక వ్యూహాత్మకమైన ప్రదేశం.

## IV. వ్యక్తిగత ప్రతిఘటన (18:21–24)

A. కర్మెలు వద్ద సమకూడిన గుంపులను చిత్రీకరించుట:

   1. ఒక ప్రక్క:
      a. 450 మంది బయలు ప్రవక్తలు వారి అనుచరులు
      b. వేలాదిమంది ఇశ్రాయేలీయులు: ప్రజల్లోని ప్రముఖులు, ప్రజల నాయకులు మరియు యితరులు
      c. రాజు అతని పరివారం
   2. యిక అవతలవైపు ఏలీయా ఒంటరిగా ఉన్నాడు: అతని విషయం మీరేం బాధపడకండోయ్.

a. ఇది 1000 మందిలో ఒకడు కాదు; ఇది 1000 మందికి ఒకడు మరియు దేవుడు.
b. ఏలీయా తన అధీనంలో తానున్నాడు. ఈ అధ్యాయంలో అతను ఎప్పుడు మాట్లాడినా అధికారంతో మాట్లాడుచున్నాడు, ప్రతిమాట అధికారంతో కూడుకొనియున్నది.

B. కర్మెలు పర్వతం మీద మొట్టమొదటిగా ఏలీయా ఎదుర్కొన్నది ప్రవక్తలను కాదు లేదా రాజును కాదు గాని, సామాన్య *ప్రజానీకాన్ని*.

1. ఏలీయా ఏమంటూన్నాడంటే, “ఇది తీర్మాన సమయం!” (21ఎ వచనం).
2. ప్రజలు “ఒక్క మాటకూడ!” అతనికి ప్రత్యుత్తరమియ్యలేదు (21బి వచనం). వాళ్ళు పరిస్థితులనెదుర్కొని బాధ్యతతో వ్యవహరించడానికి సిద్ధంగాలేరు.
3. ఏలీయా యిక్కడ ఒక ప్రతిపాదన చేస్తున్నాడు (22-24ఎ వచనాలు)!
   a. బయలు ప్రకృతి యొక్క దేవుడు అన్న సంగతి మర్చిపోవద్దు. సూర్యుడు అతని సింహాసనం.
   b. అదే గనుక నిజమైతే, అగ్ని పంపించడం అతనికొక చిన్న పిల్లలాట లాంటిది.
4. ప్రజలంతా “అది మంచి ఆలోచన” అని అంగీకరించారు (24బి వచనం) (NASB అనువాదం).

## V. వేదాంతపరమైన ప్రతిఘటన (18:25-29)

A. ఏలీయా బయలు ప్రవక్తలతో ముఖాముఖిగా మాట్లాడడం యిదే మొదటి సారి (25 వచనం).

1. ఈ ప్రతిపాదన ఎంతవరకు సమంజసంగా ఉంది అంటూ వారిని ఏదో సాదరంగా అడగడంలేదు, వారికి *ఆజ్ఞాపిస్తున్నాడు*.
2. వాళ్ళు దీనికి ఒప్పుకోవాలి లేదా ప్రజల ముందు ఓటమిని అంగీకరించాలి

B. ఇక్కడ 26నుండి 29 వరకు మనకు విచారకరమైన దృశ్యం మన కళ్ళముందు కదలియున్నది. అది ఆ యొక్క వృథా మతమును బట్టి అల్లరి సంప్రదాయం మాత్రమే కనబడుతుంది.

1. ఇక్కడ ప్రదర్శించబోతున్న ప్రజానీకం బాగా ఆకట్టుకోబడ్డారు. యిక తర్వాతి ఆరు ఏడు గంటలు బయలు ప్రవక్తలు ఎక్కడలేని పూనకంతో ఎగిరి కేకలు పెడిబొబ్బలతో పెద్దవేడుక చేసినంత పని చేశారు.
2. ఏలీయా యొక్క ఎగతాళి (27 వచనం) యిది రెండు విధాలైన ఉద్దేశంతో కూడుకొని యున్నది.
   a. ఒక అన్యమతం యొక్క నిస్సత్తువను బాహు వింతగా కనబరుస్తున్నాడు.

b. ఈ ప్రవక్తల యొక్క సిగ్గుమాలిన వ్యవహారాలను చూచి ప్రజల్ని ప్రవక్తలను చీదరించుకుంటున్నవారిని ఏలీయా బాగా గమనిస్తున్నాడు.

## VI. ఒక నిశ్చయమైన ప్రతిఘటన (18:30–35)

A. ఇప్పుడు ఏలీయా వంతు. యిక్కడ ప్రజలను అతడు సమకూర్చే పనిలో ఉన్నాడు. వారి వారి విమర్శలను ఎదుర్కోలును సమర్థించుకుంటున్నాడు.

B. పడగొట్టబడిన యెహోవా బలిపీఠాన్ని మరలా చేస్తున్నాడు.

C. యిక్కడ బలిని సంసిద్ధం చేశాడు దాన్ని సారిసారికి నీళ్లలో తడిపి ముద్ద చేశాడు. అంటే యిక దాంట్లో ఎలాంటి మంత్రతంత్రాలకు ఆస్కారంలేకుండ అని అర్థం (దగ్గరలో ఉన్న సముద్రంలో కావలసినంత నీరు ఉన్నది).

D. తీర్మానం చేసే సమయం కోసం అతను ప్రజలను సంసిద్ధం చేస్తున్నాడు.

## VII. ప్రార్థనా పూర్వకమైన ప్రతిఘటన (18:36–39)

A. ఏలీయా మరలా తన దేవుని ముందు నిలిచాడు. బయలు ప్రవక్తలు అప్పటికే ఆరు లేక ఏడు గంటలు నిర్వవధిగా కేకలు బొబ్బలు పెట్టి అలసిపోయారు. ఏలీయా యొక్క సంక్షిప్త ప్రార్థన ఒకటి రెండు మాటల్లో, వచనాల్లో యున్నది (36, 37 వచనాలు)!

B. ఆకాశంనుండి అగ్ని దిగివచ్చి ఆ బలిని దహించివేసింది. ఆ బలిని మాత్రమే కాదు, రాళ్లు మట్టి చుట్టూపోసిన నీళ్లను దహించి బుగ్గి చేసింది (వచనం 38)!

C. యెహోవా అనే నామం బహుశ ప్రజల పెదాల ద్వారా ఉచ్ఛరింపబడటం అనేక సంవత్సరాల తర్వాత అదే మొదటి సారి (39 వచనం)!

## VIII. అభ్యాస సిద్ధమైన ప్రతిఘటన (18:40)

A. బయలు ప్రవక్తలంతా చంపబడినారు.

B. దేశంలోని ఆత్మీయ భ్రష్టత్వానికి యిక పెద్ద శస్త్రచికిత్స జరగాలి: సమకూర్చండి; *అందరిని* సమకూర్చండి; ఎవడ్నీ వదిలి పెట్టవద్దు!

**ముగింపు**

A. ఈ రోజుల్లో కూడ ప్రజల్లో యిప్పటికి కొన్ని గుంపులు లేకపోలేదు:
   1. ఏలీయావలె దేవునికి పూర్తిగా సమర్పించుకొని ఆయన చిత్తాన్ని జరిగించడానికి సంసిద్ధులైన వ్యక్తులున్నారు
   2. మరి కొందరు బయలు ప్రవక్తల్లాగ: అవినీతికి అంకితమై గుండెలనిండా పాపాన్ని అరాచకాన్ని నింపుకొన్న వ్యక్తులున్నారు
   3. "రెండు తలంపుల మధ్య కుంటుతున్న" ఇశ్రాయేలీయులు విభిన్న మనస్తత్వాలుగలవాళ్ళు ఉన్నారు (KJV)

B. మనం ఆ మూడవ గుంపులోవున్న ఇశ్రాయేలు ప్రజల్లాగ ఉండి యుండవచ్చు.

అలాంటప్పుడు ఈ పాఠం మనకెంతో గొప్ప పాఠాన్ని నేర్పడానికి ఒక సందేశమివ్వడానికి సిద్ధంగా ఉందన్న మాట.

1. క్రైస్తవులంగా ఈ సమయంలో ప్రభువుకు పూర్తిగా సమర్పించుకొన్న వ్యక్తులంగా ఉండడానికి సిద్ధపడివుండాలి!
2. ఏదో ఆకాశంనుండి అగ్ని దిగివచ్చి మనల్ని ఒప్పింపజేస్తుందని కాదు, కాని దేవుని యొక్క వాక్యమే ఒక దహించు అగ్నియైయున్నది (యిర్మీయా 5:14; 23:29); అది శక్తిగలది! "నమ్మివానికి సువార్త దేవుని శక్తియై యున్నది" అని రోమీయులకు 1:16 చెప్పుచున్నది.
3. దేవుడు యిప్పటికి కూడ *సమర్పించుకున్న* వ్యక్తులకోసం చూస్తున్నాడు.

---

## ఓబద్యా (1 రాజులు 18:3-16)

రాజులు మొదటి గ్రంథం 18:3-16 వరకు యున్న వాక్యభాగం అటు ఏలీయాను, ఇటు బయలు ప్రవక్తలను గురించిన స్పష్టత మనకు కలిగిస్తుంది. దీంట్లో మనము ఎంతో తెలుసుకోవాలని యిష్టపడుతున్న వ్యక్తిని పరిచయం చేయబడుతున్నాము: ఓబద్యా.

"ఓబద్యా" అంటే అర్థం "ప్రభువు యొక్క సేవకుడు." బైబిల్లో ఎంతోమంది ఓబద్యాల గురించి పేర్కొనబడింది. ఆ ఒక్క అధ్యాయంగల "ఓబద్యా" రచనను వ్రాసింది యితనేనని కొందరనుకొంటారు. ఆ విషయం మనకంత ఋజువుగా తెలియదు. కాని అతనిగురించి తెలిసింది కొంచెమైన ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది:

(1) అతడు "యెహోవాయందు భయభక్తులు గలవాడు" (3 వచనం). భ్రష్టుపడిన ఇశ్రాయేలులోని ఉత్తర రాజ్యాల్లో యింకా అక్కడక్కడ విశ్వాసం యింకా నిలిచివుంది.

(2) అతడు వ్యక్తిగతంగా కొంత శ్రమ తీసికొనవలసినప్పటికిని విశ్వాసాన్ని కాపాడ్డానికి కొంత కృషి చేశాడు. "... యెజెబెలు యెహోవా ప్రవక్తలను నిర్మూలము చేయుచుండగా ఓబద్యా వారిలో వందమందిని గుహలో ఏబదేసి మందిగా దాచి అన్నపానములిచ్చి వారిని పోషించెను" (4 వచనం). ఆయా వ్యక్తులను అపాయాల్లోనుండి యుక్తిగా తప్పించి రక్షించిన అనేకులైన వీరుల కథలను గూర్చి మన జ్ఞాపకానికి తేబడెను.

యిక్కడ ఓబద్యా అతని కాలంలో ఎదురవుతున్న కష్టాలను ఎదుర్కొంటున్న సమయానికి ఏలీయా సమయాలకు చాలా తేడా యున్నది. ఏలీయా కాలంలోని అతి క్లిష్ట సమస్యల కాలంలో ఏలీయాను గొప్ప ఉద్దేశంతో వాడుకున్నాడు దేవుడు. అలాంటప్పుడు ఓబద్యా చేసినవి ఏమంత గొప్పవేమి కాదు అని మనం చెప్పగలం కదా? ఏదైనా సమస్యను పరిష్కరించడానికి ఒకటి కంటె ఎక్కువ పరిష్కార మార్గాలున్నవి కాని ప్రతి విధానములో ప్రశంసనీయమైనది ఏదో ఒకటి ఉంటుంది.

(3) ఓబద్యా ఒక బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగిగా తన పదవీ బాధ్యతలు కలిగియున్నప్పటికి తన విశ్వాసాన్ని తాను కాపాడుకున్నాడు. వాస్తవానికి అది దేవుడు లేని అరాచక ప్రభుత్వం. దానికి తోడు అతడు "అహాబు యింటివారిపై అధికారిగా" (3 వచనం) ఉన్నాడు. ఆ దేశాన్నంత రెండు భాగాలుగా విభజించడంతో అహాబుకు అతని పట్లయున్న నమ్మకం చూస్తున్నాం (6 వచనం). అహాబు రాజు సమయం వచ్చేసరికి ఆ రోజుల్లో రాజుయొక్క

గృహనిర్వాహకుడు రాజుకు ముఖ్యమైన సలహాదారుడుగా పని చేసేవాడు.

ఈ స్థానాన్ని అహాబు రాజు ఓబద్యాకు యిచ్చాడంటే అతనిలోవున్న నమ్మకత్వమునుబట్టి. బహుశ ఓబద్యా యొక్క ఆత్మీయ స్థితి అతనికి తెలియక పోవచ్చు. యెజెబెలు భర్తగారైన అహాబుకు యిలా యెహోవా ప్రవక్తలను దాచియుంచాను అన్న సంగతి మాత్రం చెప్పలేదు. అది ఎలా ఉన్నా అతను యెహోవాయందు అతనికి విశ్వాసం ఉందని మాత్రం మనకు తెలుసు. అది చాలా మర్మంగా ఉంచుకున్నాడని యింకా బాగా ఎలా తెలుసుకోగలం. ఎందుచేతనంటే, అహాబు రాజులాంటివాడు సైతం యెహోవా పట్ల నమ్మికతో అనుసరించే వ్యక్తిని నమ్మగలిగియున్నాడు కాబట్టి అతని భక్తి అతడు రాజుకు విధేయుడవడానికి సహకరించింది కాబట్టి. ఈ రోజుల్లో సైతం అవినీతిపరులు నమ్మకమైన వారిని వారి పనులపై నాయకులుగా నియమించుకుంటున్నారు గదా!

అహాబు యింటిమీద ఓబద్యా ఆధిపత్యము గురించి క్లైడ్ మిల్లర్ గారు ఏమంటున్నారో దాన్ని నేనెంతో యిష్టపడుతున్నాను: "ఓబద్యాగాని, దానియేలు, నెహెమ్యాల్లాంటివారు ఏ గొప్ప సత్యాన్ని వెల్లడిచేస్తున్నారంటే, ఒకడు ప్రభుత్వ పరంగా ఒకరిక్రింద సేవకునిగా పనిచేస్తూ కూడ యెహోవాకు నమ్మకమైన సేవకునిగా ఉండవచ్చుని."[1]

సుచన

[1]Clyde M. Miller, *First and Second Kings,* Living Word Commentary (Abilene, Tex: A.C.U. Press, 1991), 7:268.